# కర్నాటి భానుప్రసాద్‌ను అరెస్ట్ చెయ్యాలి

## న్యాయవాద దంపతులకు మద్దతుగా ఊపందుకున్న ఉద్యమం

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గత నెల24వ తేదీ సంవత్సరములో విడిఓస్ కాలనీ అపార్ట్మెంటులో ఉంటున్న ఖమ్మం కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న న్యాయవాద దంపతులైన క్రిష్టఫర్ మరియు అనురాధలపై సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో అపార్ట్మెంటులో అద్దెకు ఉంటున్న నేలకొండపల్లి గ్రామానికి చెందిన కర్నాటి భానుప్రసాద్ కుమార్తెకు న్యాయవాద దంపతుల మధ్య చిన్నపాటి వివాదం ఉన్నదని అపార్ట్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ మాట్లాడుకుందాం రండి అని క్రిందికి పిలిచారు. భానుప్రసాద్ కుమార్తె మీరు నన్ను తిట్టారు అని న్యాయవాద దంపతులను అడుగుచున్నది, మేము నిన్ను తిట్టలేదమ్మా, మాకేం అవసరం అని చెప్పుచున్నారు. ఈ విషయం చర్చించుచుండ గానే కర్నాటి భానుప్రసాద్ మరియు వారి అనుచరులు అకారణంగా న్యాయవాద దంపతులను విపరీతంగా కొట్టి, తిట్టడమే కాకుండా, రాక్షసంగా, ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేశారు. ఈ విషయం. ది. 24-12-2022 రాత్రి ఖమ్మం 2 టౌన్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, కనీసం కేసు కూడా రిజిస్టర్ చేయలేదు. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ది. 04-01-2022 తేదీన ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ మరియు జైభీమ్ న్యాయవాదులకు మద్దతు తెలియజేయగా, సుమారు 100 మంది న్యాయవాదులు ర్యాలీగా ఖమ్మం 2 టౌన్ పోలీస్



స్టేషన్కు వెళ్ళి ప్రశ్నించగా, అప్పుడు కర్నాటి భాన్పుసాద్ వారి అనుచరులపైన ఎస్సి, ఎస్టి, యాక్ట్ మరియు 307 ఐ.పి.సి. క్రైమ్ నెం. 07/2023 పెట్టినారు. ఆనాటి నుండి నేటి వరకు ముద్దాయిలను అరెస్ట్ చేయలేదు. ఈ కేసులో ఉన్న ముద్దాయిలను వెంటనే అరెస్ట్ చేయాలని మరియు ది. 24-12-2022వ తేదీన ఎఫ్.ఐ.ఆర్. దరఖాస్తు ఇస్తే 4వ తేదీ వరకు ఎఫ్.ఐ.ఆర్. రిజిష్టర్ చేయడం పై నిర్లక్ష్య వహించి, కేసును నీరుగార్చిన 2 టౌన్ బాధ్యులపై మరియు ఏసిపి గారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిజాయితీ ఉన్న ఉన్నతాధికారి చే నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. 1. సిపిఐ నాయకుడు కర్నాటి భానుప్రసాద్ అతని గూండాలను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి. 2. నిందితులకు కొమ్ముకాస్తూ, కేసును నీరుగార్చిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. 3. ఎస్సి, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి. 4. న్యాయవాద దంపతులపై దాడిచేసిన వారిని వెంటనే అపార్ట్మెంట్ నుండి ఖాళీ చేయించి అక్కడ శాంతియుత వాతావరణం నెలకొల్పాలి. 5. న్యాయవాద దంపతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. సామాజిక కుల ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. అట్టి విషయం పై రఘునాథపాలెం ఎమ్మార్వో కు, అర్బన్, రూరల్ ఎమ్మార్వో లకు మరియు ఆర్డిఓ కు, మున్సిపాలిటీ కార్యాలయం లో వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, పద్మాచారి, బద్రునాయక్, నకిరికంటి సంజీవరావు, పెరుగు వెంకటరమణ, అబ్దుల్ రహమాన్, కొట్టే సుధాకర్, ఎస్.కె నజీమా, ఉపేంద్ర నాయక్, దాసరి శ్రీనివాస్, రమ్య, జమీల్, నాగేశ్వరావు, సతీష్ నాయక్, బండి రవి, నాగటి గోపాల్, రాము, జె. రవి, శ్రీను, అఖిల్, వీరన్న, ఖాదర్, ఆస్లిమ్ తదితరులు పాల్గొన్నారు.









## దళిత టీచర్ మల్లికార్జున్‌పై

## బిజెపి, ఆర్ఎస్ఎస్ చేసిన దాడికి నిరసన





**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా ధర్నా చౌక్ లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ దళితుల మీద చేసే దాడులను తీవ్రంగా ఖండించారు. దేశంలో లాగా ఈ రాష్ట్రంలో దళితుల మీద, మైనార్టీ వర్గాల మీద చేసే దాడులను సిఐటియు ఉపేక్షించేది లేదని భవిష్యత్తులో ఇలాంటి దాడులు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని మాట్లాడారు, అలాగే దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం మీద దాడులను ప్రోత్సహిస్తూ వారి ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రజలకు కార్మికులకు అంట కట్టే విధంగా ప్రభుత్వ ఆస్తులను పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు ,అంబానీ, ఆదానీలకు దోచిపెడుతూ దేశాన్ని అతి తక్కువ కాలంలో వారు చేసిన పరిపాలనలో 8 సంవత్సరాలలో 70 లక్షల కోట్లు అప్పు చేయడం గత ప్రభుత్వాలు ఆస్తులను నిర్మాణం చేస్తే ,ఈ ప్రభుత్వం ఆస్తులను అమ్మకానికి పెట్టి ప్రజలను మోసం చేస్తుందని, అలాగే మతతత్వాన్ని రెచ్చగొడుతుందని ఇలాంటి విధానాలు తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ రానివ్వమని కలిసి వచ్చే కార్మిక రంగాలతో పార్టీలతో కలిసి పనిచేసి బిజెపి వ్యతిరేక శక్తులను కూడగట్టి తగిన బుద్ధి చెప్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పేరంపల్లి మోహన్ రావు, బండారు యాకయ్య గారు, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లా ఉపేందర్, అమ్మాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శీను సిహెచ్ జిల్లా నాయకులు మాచర్ల గోపాల్ గారు, త్రీ టౌన్ కన్వీనర్ ఎర్ర మల్లికార్జున్ ,టూ టౌన్ కన్వీనర్ కాంపటి వెంకన్న, జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు, హవేలీ కన్వీనర్ పవన్ ,మురళి టూటౌన్ సిఐటియు నాయకులు నర రమేష్, శెట్టి రవీందర్, సిఐటియు, ట్రాక్టర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య ,రామదాసు నాయకులు కాసిం, ఎస్వీఆర్, నాగేశ్వరావు పాల్గొన్న





# ఖమ్మంలో బీఆర్ఎస్ ఆటలు సాగవు..కాంగ్రెస్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, ఇక్కడ ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూట్లో రాయి తీయలేనోడు ఏట్లో రాయి తీస్తానన్నాడట అలా ఉంది కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పరిస్థితి అని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీలకు నిధులు ఇవ్వలేని ప్రభుత్వం బీ ఆర్ ఎస్ తో దేశాన్ని బాగు చేస్తదా అని విమర్శించారు. 8 సంవత్సరాలలో ఏ ఒక్క రంగం కూడా అభివృద్ధి చెందలేదని ఆరోపించారు. స్థానిక మంత్రి నాయ పైసా కూడా హైదరాబద్ నుండి తీసుకురాలేదని జిల్లా ప్రజల కట్టే పన్నులు, ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ లతో వచ్చే ఆదాయంతో తన ఆస్తులు ఉన్న ఏరియాలో నాలుగు డివైడర్లు కలర్ఫుల్ లైట్లు వేయించి అభివృద్ధి చేశామని చెప్తూ డప్పు కొట్టుకుంటున్నారని విమర్శించారు. అంత అభివృద్ధి చేసిన వాళ్లయితే బహిరంగ సభకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అవినీతిపరుల ఫోటోలకి బదులు అభివృద్ధి కార్యక్రమాలను పెట్టి ఉండాలని అన్నారు. మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామని చెబుతున్న కేటీఆర్ ఏ ఒక్క మున్సిపాలిటీకి ప్రత్యేక నిధుల కేటాయించలేదని స్పష్టం చేశారు. వైరా, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీల అభివృద్ధికి ఎంత మొత్తం నిధులు కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ విధానాలు అరచేతుల్లో వైకుంఠపురం చూపించే విధంగా ఉంటాయని ఆచరణకు మాత్రం రావని ఎద్దేవా చేశారు. అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించిన కేసీఆర్ ఇంతవరకు నిధులే విడుదల చేయాలేదని అన్నారు. కుర్చీ ఏసుకొని కూర్చొని పోడు రైతులకు పట్టాలిస్తానని చెప్పి ఇంతవరకు ఒక్క రైతుకు కూడా పట్ట పంపిణీ చేయలేదని అన్నారు. కలెక్టరేట్ నిర్మాణానికి 38 కోట్లకి అంచనా వేస్తే ఆరు నెలల కాలానికే 20 కోట్లు పెంచి దాదాపు 50 నుంచి 60 కోట్ల ఖర్చు అయిందని, ఎప్పుడో ఆరెండ్ల కింద డబుల్ బెడ్ రూం ఇండ్లకు 5 లక్షల రూపాయలు కే టాయించి ఇప్పుడు 3లక్షల రూపాయలు ఇస్తామనడం లోనే మోసం కనపడుతుందని అన్నారు.ఇంకా ఇంకా మోసపోడా నికి జిల్లా ప్రజలు సిద్ధంగా లేరని ఖమ్మం నుండే కేసీఆర్ కు రాజకీయ వీఆర్ఎస్ తప్పదని హెచ్చరించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ అధికారాలు ఎవరికి శాశ్వతం కాదని అన్నారు. హరీష్ రావు కాంగ్రెస్ గురించి మాట్లాడే ముందు గతంలో కాంగ్రెస్ ఏం చేసిందో గుర్తుచేసుకుని మాట్లాడాలని అన్నారు. సోనియమ్మ దయతో నేడు అధికారమెక్కి కాంగ్రెస్ పై అవాకులు చెవాకులు పేలోద్దని హెచ్చరించారు. పార్టీ బహిరంగ కోసం కలెక్టర్ స్వయంగా డోజర్ దగ్గర నిలబడి సభా స్థలిని శుభ్రం చేయించడం ఎక్కడా చూడలేదని అన్నారు. కేసీఆర్ నియంతృత్వ పోకడలకు కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ పిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా యవజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఖమ్మం నగర కాంగ్రెస్ కార్పోరేటర్లు మిక్కిలినేని మంజులానరేందర్, ముస్తఫారఫేదాభేగం,రాష్ట్ర మైనారిటి నాయకులు బియచ్ రబ్బాని, నగర బి సి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర మైనారిటి అద్యక్షులు అబ్బాస్, నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.